


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ ఒకరు :- మందులు **వాడవచ్చా**?

సద్గురువు :- శరీరమే మాయ. ఇక దాని కోసం తీసుకున్న టాబ్లెట్లు **కూడా** మాయే కదా. కనుక అవసరమైనప్పుడు తీసుకోవడం వల్ల **ఇబ్బంది** ఏమీ లేదు.

❖ ఒకరు :- సతీష్ ఎందుకలా గురువుగారిని **ప్రశ్నలు** వేసి విసిగించడం?

సద్గురువు :- ఇప్పుడు సతీష్ ను ప్రశ్నలు **వేయకుండా** ఆపడం ఆ బ్రహ్మ దేవుని వల్ల కూడా కాదు. ప్రశ్నలు **కలగని** స్థితి సతీష్ కి వచ్చినప్పుడు; 'సతీష్' చేత ప్రశ్నలు **వేయించడం** కూడా బ్రహ్మ దేవుని వల్ల కాదు.

.

❖ ఒకరు :- అందరూ **విధికి** బలిపశువులేనా? గురువు ఏమి చేయలేడా?

సద్గురువు :- నీవు చెప్పే గురువు **కూడా** విధికి బలి అవుతున్నవాడే. కాబట్టి "విధి"నే **నిజంగా** గురువు అనాలి.

❖ ఒకరు :- భగవంతునిలో **సదా** లీనమై ఉండాలని కోరిక...

సద్గురువు :- భగవంతునిలో లీనం కావడానికి, అసలు నీవెప్పుడు ఆయనకు **విడిగా** ఉన్నావు.

❖ ఒకరు :- పరమాత్మను **పొందటానికి** మార్గమేమి?

సద్గురువు :- అంతటా **ఉన్న** వస్తువును పొందటానికి మార్గమేమిటి? గమ్యమేమిటి?